# నజారత్ ఉద్యోగి సత్తార్, సంస్మరణ సభ







**హనుమకొండ న్యాయవాగం, అక్టోబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా కోర్టులో నజారత్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మహమ్మద్ సత్తార్ ఈనెల 19న గుండెనొప్పితో బాధపడుతూ హఠాత్ మరణం చెందాడు, ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని న్యాయవాదుల ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు ఈ సమావేశానికి మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు మరియు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ పాల్గొని మాట్లాడుతూ... సత్తార్ అకాల మరణం తీరని లోటు అని అతని సేవలు మరువలేని అని తన సేవలను గుర్తు చేశారు ఇన్ని సంవత్సరాల కాలంలో సత్తార్ మంచి సేవలందించిన ఉద్యోగిగా గుర్తింపు పొందడానీ ఇలాంటి సంఘటన ఎవరికి రాకూడదని పని ఒత్తిడిలో ఉన్న ఏ ఉద్యోగి అయినా ఓపిక ఓర్పుతో తన విధులు నిర్వహించాలని అలాగే తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు అనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు మాట్లాడుతూ... నజారత్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్తార్ మరణం తీరని లోటు అని అది భర్తీ చేయడం చేయడం సాధ్యం కాదు కానీ తనకు రావాల్సిన బెనిఫిట్స్ తొందర్లోనే అందించుటకు తమ ప్రయత్నం చేస్తామని అన్నారు ఇలాంటి సమస్య ఎవరికి ఎదురు కావద్దని భావిస్తున్నట్లు చెబుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతిని ప్రకటించారు, ఈ కార్యక్రమంలో, సత్తార్ కుటుంబ సభ్యులు తల్లి లాల్ బి, భార్య ఆసరా బేగం, కుమార్తె యస్మిన్, గౌస్, ఖదీర్ లు పాల్గొనగా న్యాయవాదుల ఉద్యోగుల సంఘం మల్లికార్జున్, కార్యదర్శి విజయ్, రవికాంత్, జగన్ నాయక్ శ్రావణ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# దీపావళి నోముల ఆచారం సమాజానికి వెలుగు మార్గం

● రావుల స్వామి, కరాటే మాస్టర్, సోషల్ వర్కర్



**పరకాల, అక్టోబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**దీపావళి పండుగ సందర్భంగా నోముల ఆచారం గొప్పతనం గురించి సోషల్ వర్కర్, కరాటే మాస్టర్ రావుల స్వామి ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ దీపావళి అనేది కేవలం టపాసులు కాల్చే పండుగ కాదు.అది చెడుపై మేలుని గెలిపించే సంకల్పం.ఈ రోజున మహిళలు చేసే 'నోములు' ఆ సంకల్పానికి ప్రతీక.నోములు చేసే స్త్రీలు తమ కుటుంబం, సమాజం, దేశం కోసం శ్రేయస్సు కోరుతారు.అదే దీపావళి యొక్క అసలు అర్థం," అని తెలిపారు.నోములు అంటే దేవతను ఆహ్వానించడం మాత్రమే కాదు,మనసులోని అంధకారాన్ని తొలగించి సత్యం, ధర్మం, శాంతి అనే మూడు విలువలను వెలిగించడం.ప్రతి దీపం ఒక ఆలోచనకు ప్రతీక.ఆ ఆలోచనలు మన సమాజాన్ని వెలుగుతో నింపుతాయి," అని చెప్పారు.ఇక ప్రతి సంవత్సరం దీపావళి సందర్భంగా ఆయన స్వయంగా మహిళలతో కలిసి నోముల కార్యక్రమంలో పాల్గొంటారు.పేద కుటుంబాలకు దీపాలు, మిఠాయిలు, వస్త్రాలు పంపిణీ చేస్తారు.సేవా భావంతో జరిపే ఈ కార్యక్రమం నోముల ఆధ్యాత్మికతను మరింత బలపరుస్తోంది.దీపావళి నోములు కేవలం ఆచారం కాదు,అది మన సమాజానికి వెలుగు పంచే సంస్కృతి.స్త్రీలు చేసే ప్రతి నోము ఒక శుభప్రతీకం.వారు వెలిగించే దీపమే మన దేశానికి ఆశాకిరణం," అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన నోముల ఆచారాన్ని పాటిస్తూ సమాజం ఐక్యంగా, శాంతిగా జీవించాలని ప్రజలను పిలుపునిచ్చారు.దీపావళి పండుగను మత పరమైనదిగా కాకుండా, మానవతా వెలుగుగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పాఠశాలలను సందర్శించిన విద్యశాఖ అధికారి ఏ.సిద్ధార్థరెడ్డి







**వాజేడు, అక్టోబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** వాజేడు మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సిద్ధార్థరెడ్డి సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను,బోధనా పద్ధతులు, విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు.తదనంతరం ఎం.పీ.పి.ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాధపురం, కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి,పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, ఉపాధ్యాయులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి అనుసరించాలని,ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించా లని,బోధనా అభ్యసన కృత్యాలను అనుసరించి బోధన చేయాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి,పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ, విద్యార్థులందరూ సమయసారిణి పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్. ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు.అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100 శాతం నమోదు చేసి ముందంజలో ఉందని మండల విద్యాశాఖాధికారిని అభినందించారు.బడికి రాని పిల్లల జాబితా తయారుచేసి,బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయి పైతరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయకులు పీర్ల కృష్ణబాబు ,మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు ,స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనందరావు ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై దాడి అమానుషం

● టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ





**హనుమకొండ, అక్టోబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**నమస్తే దినపత్రిక యూనిట్ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడి యత్నం అమానుషమని టిడబ్ల్యూజే ఎఫ్ హను మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్య దర్శులు టి.వి .రాజు గౌడ్ అంతడు పుల శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలపై వార్తలు రాసే పత్రికలకు వార్తలు వ్రాసే స్వేచ్ఛ ఉంటుందని, వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపుల కు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటు లేదని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని భావప్రకటనా స్వేఛ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి టిడబ్ల్యూ జేఎఫ్ హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టివి రాజు, అంతడుపుల శ్రీనివాస్ హితువు పలికారు.

# కార్యకర్తల దాడిని సహించం



● కాంగ్రెస్ బీసీ డ్రామా ఆపాలి

● దాడిచేసిన వారిని రేపటి కల్లా అరెస్ట్ చేయాలి ● పోలీసులు వారి పని వారు చేయాలి ● జాతీయ పార్టీ బీజేపీని తక్కువ అంచనా వేస్తే చూస్తూ ఊరుకోం

● బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బిజెపి కార్యకర్తలు పై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని, దాడి చేసిన వారిని రేపటి కల్లా అరెస్టు చేయాలని, పోలీసులు వారు పని వారు చేయాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు సీతారాం నాయక్ హెచ్చరించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచన మేరకు సత్తుపల్లిలో బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండించడంతోపాటు వారిని పరామర్శించి, దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని తెలియజేసేందుకు వచ్చామని తెలియజేశారు. బీసీ బంధు సందర్భంగా సత్తుపల్లిలో బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లాలో బీజేపీ బలపడుతోందని కొంతమంది భయపడి మా నాయకులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. దీనిపై మేము పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌కి వినతిపత్రం అందజేశాం. బీజేపీ కార్యకర్తలు గాయపడినా, బాధ్యులపై కేసులు నమోదు కాలేదని, ఇది ప్రజాస్వామ్యానికి అవమానం అని అన్నారు. సీపీ సునీల్ దత్ కి మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకుని న్యాయం చేయాలని కోరారు. మా కార్యకర్తలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు. బీజేపీ జాతీయ స్థాయి క్రమశిక్షణ గల పార్టీ అన్నారు. కార్యకర్తలపై భౌతిక దాడి చేయడం నేరం. మా సహనం పెద్దది కానీ, దానికి పరిమితి ఉంది. పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు.**కాంగ్రెస్ బీసీ డ్రామా ఆపాలి** కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలి అని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచితే రాజ్యాధికారం రాదు. ముందు మంత్రి పదవులలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత జెడ్పిటిసి, ఎంపీటీసీలలో రిజర్వేషన్ అమలు చేయండి. ఓసీ మంత్రులు నిజంగా సామాజిక న్యాయం నమ్మితే రాజీనామా చేసి బీసీలకు అవకాశం ఇవ్వాలని ఆయన సవాలు విసిరారు. ఉన్న ఇద్దరు బీసీ మంత్రులను ఆగం చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం అని చెప్పి అందులో 10శాతం ముస్లింలకు కేటాయించడం సరికాదన్నారు. బిజెపి ఖమ్మంలో అభివృద్ధికి జాతీయ రహదారుల నిర్మాణం, 10వ స్థానంలో ఉన్న భారత్ ను 4వ స్థానంలో కి తెచ్చిందన్నారు. బిసిలను నాశనం చేసే కాంగ్రెస్ కు భవిష్యత్ ఉండదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉద్దేశించి "మీరు మంచి వ్యక్తి. కానీ మీరు కూడా ఎస్సీ బిడ్డనే కదా! బీసీలకు న్యాయం చేయండి. మంత్రివర్గంలో వారికి గౌరవప్రద మైన స్థానాలు ఇవ్వండి" అని సీతారాం నాయక్ విజ్ఞప్తి చేశారు. **తెలంగాణలో మార్పు ఖాయం** తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని, తెలంగాణలో నిజమైన ప్రజా ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. జూబ్లీహిల్స్‌లో త్వరలోనే మార్పు కనిపిస్తుంది. ఇకపై ప్రతి దాడికి బలమైన ప్రతిస్పందన ఇస్తాం అని ఆయన ముగించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు కాంతి కిరణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంగమల్ల ఆనంద గౌడ్, రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, ఈవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నున్నా రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, ఎన్ బెనర్జీ, మందడపు సుబ్బారావు, జ్వాల నరసింహారావు, ఆర్విఎస్ యాదవ్, కె సుదర్శన్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వెంకటకృష్ణ మృతి పట్ల సంతాపం






**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ జర్నలిస్ట్ వెంకటకృష్ణారావు మృతి పట్ల జర్నలిస్టులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెంకటకృష్ణ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం జర్నలిజం రంగానికి తీరనిలోటని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, పలువురు సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ లో బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన, ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. వెంకటకృష్ణ తన పాత్రికేయ జీవితంలో నిజాయితీ, నిబద్ధతతో సేవలందించారని సభలో జర్నలిస్టులు గుర్తుచేశారు. యూనియన్ బలోపేతానికి ఆయన పోరాటపటిమ, ఆయన సేవలు నూతన తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. యూనియన్ చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకోసం వెంకటకృష్ణ చేసిన కృషిని సంతాపసభలో పాల్గొన్న జర్నలిస్టులు, స్నేహితులు కొనియాడారు. ఆరోగ్యం పట్ల ప్రతి జర్నలిస్ట్ జాగ్రత్తగా ఉండాలని, సంస్థలు, సంఘాలు, సమాజం కోసమే కాకుండా తమ కుటుంబం, పిల్లల చదువులపై తగిన దృష్టి సారించాలని పేర్కొన్నారు. అంతకుముందు వెంకటకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, కలవకొలను హరీష్ రాజు, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ఆర్టివి ఉదయ్, అమరవరపు కోటేశ్వరరావు, వల్లూరి సంతోష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, సాయి, రోషిరెడ్డి, వేర్పుల నాగేశ్వరరావు, రోజా, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

